కళ్ళల్లో పెళ్లి పట్టుచీర

చీకటి చీలింది

''వట్టి రూల్స్ మనిషి, రూల్స్‌తో రూళ్ళకర్రతో కొట్టినట్టు మమ్మల్ని కొడతాడు'' అంటారు డాక్టరు సుబ్రహ్మణ్యం గురించి అతని స్టేఫ్. అతను ఛార్జి తీసుకోగానే వాళ్ళని ఉదయం డ్యూటీకి 8 గంటలకు రమ్మన్నప్పుడతన్ని చెప్పుతో కొట్టాలనిపించింది వారికి.

వాళ్ళను రమ్మండవే కాకుండా అతను 8 గంటలకు ముందేవచ్చి నిన్నటి మిగిలిపోయిన శవంలా ఆస్పత్రిలో కూర్చోవడం చూస్తే, తన్ని చెట్టుక్కట్టి మరీ చెప్పుతో కొట్టాలనిపించింది వారికి.

సుబ్రహ్మణ్యం వట్టి రూల్స్ మనిషి. పేషెంట్ల హక్కులకు సంబంధించిన రూల్సంటే సూక్తుల్లా చూసుకుంటాడు. అంచేత ''చల్లన్నెయ్యి'' అని అతని పేషెంట్లు మెచ్చుకూనే అతని చెయ్యిని ''ఏం అస్తంరా బాబూ. బస్మాసురస్తం'' అని తిట్టేరు అతని స్టేఫ్. అంతేకాకుండా ''గడ్డివామి దగ్గర కుక్కలాటోడు, ఆడు తిన్డు, మరోడ్ని తిన్నివ్వడు, ఇలాటోళ్ళు మరో పదిమంది వుంటే దేశం నాశనమే'' అని దేశ భవిష్యత్ గురించి విచారించేరు.

అందరికంటే ఎక్కువ విచారించింది, మంత్రసాని సుబ్బమ్మ. సుబ్రమణ్యం ఆమెని ఆస్పత్రికి వచ్చినప్పుడు తెల్లచీర కట్టుకోక తప్పదన్నప్పుడు ఆమె ఆస్పత్రికి తెల్లచీర విప్పేసుకు వస్తావన్లేదెప్పుడూ. బ్లూ చీరలు కట్టుకుంటానంది. ''పోనీ ఏ చీరవ్వా సరే'' అంది. ఆమెకు తన స్టేన్ మాపుల్లాంటి బ్లౌజులూ, తన టఫేటా మాటల్లాంటి చీరలూ ఆస్పత్రిలోనూ, బైటకూడా కట్టుకోవడం అలవాటు. పాతడాక్టరు ''శరమ ప్రెబువు''న్నన్నాళ్ళూ వారానికో కొత్త చీర కొనుక్కోడం అలవాటు. ఈ ''వాయిదగ్గర కుక్కగా'' దొచ్చేక ఆమె రామీ పూర్తిగా పడిపోయింది. పోనీ పాతరంగు చీర్లన్నా కట్టుకోనివ్వడు ''ఎదవ మొకవాని, ఎదవ మొకం'' (అని తిట్టుకుందామె.)

సుబ్రహ్మణ్యం ఆజ్ఞ ప్రకారం ఆమె తన కొండంత జుట్టు ముడిలో పువ్వుల్లేకుండా, అంచులేని తెల్లచీర కట్టుకొని ఆస్పత్రికి వెళ్ళినప్పుడు చెట్టంత సమితి ప్రెసిడెంటు బతికుండగానే ముండమోసినట్టనిపించిందామెకు. ముసలి మీరాలా ఆఖరి సీన్లో చింతామన్లా కనిపించిందామె ప్రెసిడెంటుకి. ఇంకా హీనంగా చచ్చిపోయిన వెధవముండ శవంలా కనిపించింది ఆమెఘట్టుకామె.

సుబ్రహ్మణ్యం ఛార్జీ తీసుకున్న మర్నాడే సుబ్బమ్మని సమితి ప్రెసిడెంటుతో మితిమీరి మాటాడొద్దంటే, మితిమీరి కోపం వచ్చింది ప్రెసిడెంటుకి. అంతకంటే ఎక్కువే వచ్చింది సుబ్బమ్మకి. కోపంతో వణికిపోయింది సుబ్బమ్మ.

సుబ్రమణ్యం ఛార్జీ తీసుకున్నాక వర్సులు పువ్వులెరగరు. సుబ్బమ్మ డబ్బెరగదు. తోటివాళ్ళు సారా ఎరగరు. పేషెంట్లు కష్టమెరగరు. సుబ్రమణ్యం సుఖమెరగడు. గొడ్డులా చాకిరీ చెయ్యడమే సుబ్రమణ్యం పని. ''ఓ సర్దానా? ఓ సుకవా?'' అన్నది మరచి పనిచేశాడు. అతవలా పన్చేసి, అలా పన్జెయ్యమంటే మాత్రం వాళ్ళకెక్కళ్ళేని అభ్యంతరం వుంది. ''ఆడికేం ఐదొందలొచ్చి ఒళ్లో పడ్తాయ్ నెలయ్యేసరికి. మనలాటోళ్ళ సంగతేమిటి?'' అని వాళ్ళని వాళ్ళే ప్రశ్నించుకున్నారు. డబ్బులేక ఆత్మహత్య చేసుకున్నవాడి శవాన్ని కూడా వాళ్ళవాళ్ళకి మామూళ్ళు పుచ్చుకోందే అప్పచెప్పడం అలవాట్లేదు వాళ్ళకి.

వారం తిరకుంటడానే ఆస్పత్రి స్టేఫ్ ప్రెసిడెంటు దగ్గరికి డెప్యుటేషన్ వెళ్ళేరు. సుబ్రమణ్యం తమని పెట్టే బాధలు లేని వివరాలతో చెప్పుకున్నారు. ''అతగోడు డాక్టరేటి? ఇరణ్యకసిపుడు. ఇనపగుండెల మడిసి. ఇలాటోళ్ళు మరో పదిమందుంటే దేశం బావుపణ్ణట్టే'' అని దేశభక్తి వలకపోశారు.

ఆ ముందురాత్రే సుబ్బమ్మ ప్రెసిడెంటుతో సుబ్రమణ్యం గురించి (మంచి మినహా) అంతా చెప్పేసింది. ఐదు నిమిషాలు. ''కేవలం ముప్పయిదు నిమిషాలు'' ఆలస్యంగా వచ్చిన కాంపౌండరుకు అతను వార్నింగిచ్చిన వైనంతోటీ, వాడు ''ఎవుడూ? మన గురివిగాడు'' ఏదో మామూలు ప్రకారం ఫస్టు తారీఖున ఓ సుక్కేసుకుంటే అతనికి డిస్మిసల్ చార్జీ ఇచ్చిన తీరూ (అవ్వ! అదేనా ఫస్టు తారీఖున) అంతా చెప్పేసింది. ఇదంతా విన్న ప్రెసిడెంటు ఆమె ఆశించినంత బాధ పళ్ళేదు. ఆమె అనుకున్న ప్రకారం అతను నోట్లో చుట్ట ఉమ్మేసి జుట్టుపీకేసుకూని సుబ్రమణ్యం అంతు తేలుస్తానని ఓ వెర్రి శపథం పట్టి జీపెక్కి వెళ్ళిపోలేదు.

ఏవీ పనిచెయ్యకపోతే ఇంద్రుడు వజ్రాయుధం, అర్జునుడు గాండీవం, నువ్వు చెప్పూ తీస్తారు. కాని సుబ్బమ్మే దీ తియ్యదు. ఆమె ప్రెసిడెంటువేపు చూడవలసిన రీతిగా చూచి, చూపు కిటికీలోంచి యిళ్ళ కెళ్ళిపోతున్న గేదెలవేపు జాలిగా సారించి, ''ఎన్నైనా భరించొచ్చుగానీండిబాబు ఒంటరిగా వున్నప్పుడు ఆయన చూసే చూపు'' చివరిగేదె తోక తెగిపోయినందుక్కాబోలు ఆమె హృదయం కలతబడి మాట ఆగిపోయింది. ఆమె మాటల్లోని దేషులు ప్రెసిడెంటు పూర్తి చేసుకున్నాడు. ఆమె చెప్పినదానికంటే చెప్పందే భయంకరంగా ఉందతనికి.

ఎన్ని కేరట్ల బంగారప్పళ్ళాలికైనా ఓ చిన్న పిట్టగోడ చేర్పన్నా కావాలని సుబ్బమ్మకు బాగా తెలుసు. ఈ కేరట్లూ, కేబేజీల సంగతి ప్రెసిడెంటుకేవీ తెలీదు. అతనికి తెలిసిందల్లా సుబ్బమ్మ. పేరుని చూచి మోసపోకూడదు. సుబ్బమ్మ బావుంటుంది. చాలా బావుంటుంది. జలపాతం దగ్గర ఏర్పడ్డ తుంపర మేఘంలో విరిగిన ఇంద్రధనుస్సులా... ముకుళించబోతున్న కలువలో చిక్కుకున్న ఇంద్ర కిరణంలా — నీకు వచ్చిన పిల్లనవ్వులా ఆకర్షణీయంగా ఉంటుంది. ప్రెసిడెంటుకి సుబ్బమ్మంటే ఇష్టం. తనకి తనకున్న పదెకరాలూ రాసిచ్చేసిన పెళ్ళాంకంటే, తన్నిజైల్నించి తప్పించిన ప్లీడరుగారికంటే, పరిశత్ ఛైర్మన్‌గారికంటే, అతనికి సుబ్బమ్మంటే ఎక్కువయిష్టం. అతని కిష్టంలేనిదల్లా సుబ్బమ్మ వేపు ఎవరేనా ''అదోలా''గాని, మరింకెలాగాని చూడ్డం. ఈ చూసేవాళ్ళని అధమం చూపుల్తోనైనా కాల్చేస్తాడు.

** ** **

అదంతా నిన్న రాత్రి. ఇప్పుడు ఆస్పత్రి స్టేపు కష్టాలన్నీ సానుభూతితో విన్నాడు ప్రెసిడెంటు. విన్నాక ఎడం కనుబొమ్మ మన్మథ బాణంలా మనోహరంగా మీదకు వంచి, పళ్ళనే కన్వేయర్ బెల్టులా ఉపయోగించి నోట్లో ఉత్తరం చివర్నున్న చుట్టని దక్షిణం చివరకు తెచ్చి, కుడికన్ను చిన్నది చేసి, వీధిలో ఎంగిలాకుకోసం పరిగెత్తిన పందిని వెంట తరుముతున్న గజ్జికుక్క వేపు చూసి ''ఆపరేషన్లేవేనా చేసాడా'' అని వేదాంతిలా జనాంతికంగా అడిగాడు.

''చేసేరు'' అని కాంపౌండరు క్షణం ఊరుకొని;

''ఒక హైడ్రాసిలూ, ఒక ఎమర్జెన్సీ'' అని కలిపేదు. అని ఒక భ్రూణహత్యా, శిశుహత్యా అన్నట్టు ధ్వనంపచేస్తూ —

''ఏదైనా ఫెయిలైందా?'' వేదాంతి శోధిస్తూనే ఉన్నాడు.

''లేదు''

''ఆపరేషన్లో డబ్బేవైనా కతికేడా?''

''లేదు''

ఆపరేషన్లో సుబ్రమణ్యం డబ్బు పుచ్చుకోలేదంటే పేషెంట్ల రక్తం కళ్ళ చూడ్డం అతనికి సరదావో, హాబీయో అనుకున్నాడు ప్రెసిడెంటు. కాని ఇదేమిటి? మిగతా కేసుల్లో కూడా డబ్బు పుచ్చుకోకపోవడమేమిటి?

''బొబ్బిలిరాజుగారి తమ్ముడి టైఫాజిడ్ కేసు చేశాడు. ఎంత బలవంతం చేసినా కాణీ పుచ్చుకోలేదంటున్నాడు రాజుగారు''.

''సరి దానికేంలే'' అన్నాడు ప్రెసిడెంటు. బొబ్బిలిరాజుగారి కల్లమాటలకేంలే అన్నట్టు.

ముప్పై ఐదేళ్ళున్న ప్రెసిడెంటుకి డెబ్బయేళ్ళనుభవం వుంది. అతను మూడుసార్లు పంచాయతీ ప్రెసిడెంటై ఇప్పుడు సమితి ప్రెసిడెంటయ్యేడు. అతని మీదొచ్చిన ఖూనీ కేసిదివరకే కొట్టేసేరు. అతని సివిలప్పీళ్ళు రెండూ హైకోర్టులో పెండింగ్‌గా ఉన్నాయి. పెళ్ళానికున్న పదెకరాలూ తన పేరేనాడో రాయించేసుకున్నాడు. అనుభవశాలి కనుక అతను తొందరపడి హాస్పిటల్ స్టేఫుకి మాటివ్వలేదు. ఇదివరకున్న మంత్రసాన్ని, యిద్దరెలిమెంటరీ స్కూలు టీచర్లనీ అతను ట్రాన్సఫర్చేయించేడు. కాని డాక్టర్ని ట్రాన్సఫర్చేయించడం అంత తేలిక్కాదు దానికి ఎవరి కాళ్ళు పట్టుకోవాలో కూడా అతనికి తెలీదు. (సుబ్బకాళ్ళు తెల్లగా, మెత్తగా ఉంటాయి) ''సరే మీరు పోయి మీ పనులు చూసుకోండి'' అని లేచేడతను.

** ** **

సుబ్రమణ్యం పేదరికం, దరిద్రం, ఆకలీ అంటే తెలీకుండా సిటీలో పెరిగేడు. అతన్నాన్నకి దుమ్ములు పిండాడేసే ఒక మిల్లు పూర్తిగాను మరో మూడు మిల్లుల్లో లావుగా షేర్లూ వున్నాయి.

సిటీలో కూడా బీదవాళ్ళూ, ముష్టివాళ్ళూ సుబ్రమణ్యం కళ్ళబడ్డా అతను వాళ్ళ గురించి ఎప్పుడూ పట్టించుకోలేదు. రాకూడని మొన్నటి పీడకలల్లా వాళ్ళని మరిచిపోయేవాడు. ఈ యుగానికి సంబంధించకుండా, ఏదో పాత యుగాల పాపాలకి మచ్చల్లా మిగిలిపోయినవాళ్ళు యెన్నడూ అతన్ని ఏవిధంగానూ బాధపెట్టలేకపోయేరు.

అతను డాక్టరయ్యేక, సుల్తాన్‌పురం, సువర్ణపట్టణాలు వెయ్యలేదతన్ని గవర్నమెంటు. కసున్నట్టు అతన్ని చిన్న వూళ్ళూ, ప్రైమరీ హెల్తు సెంటర్లే వేసింది. ఆ వూళ్ళల్లోనే అతను, కనిపించిన తన మంచితనాన్ని, అగ్గిలా దహించే ప్రజల ఆకల్నీ, మనుషుల్లోని మానవత్వాన్ని,

కూకటివేళ్ళతో పెల్లగించే దరిద్రాన్నీ, పెనుమేఘాల్లా ప్రజల్ని చుట్టేసిన అజ్ఞానాన్ని క్లోజప్పులో చూడగలిగేడు.

"విరిగిన ఎముల గూళ్ళకి చర్మం తొడిగిన ప్రాణంలే ని బొమ్మల్లా వున్న వీళ్ళా నా ప్రజ?" అని విస్తుబోయేడు. "స్మశానం సన్నబూడిదలాంటి బుగ్గిలో మునిగిపోయిన ఈ పల్లెలా నా దేశం?" అని విచారించేడు. ఏముందిక్కడ? ఇక్కడ సగంమందికి ఏ కోరికా వున్నట్టు లేదు. సగంమంది చచ్చినట్లున్నారు. మిగతా సగం పూర్తిగా చచ్చినట్టున్నారు. సగంమంది సంతుష్టిగా భోంచేసి ఎన్నాళ్ళో ఐనట్టుంది. మిగతా సగంమంది యింకెప్పుడూ కడుపునిండా తిండి దొరకదన్న నిరాశతో వున్నట్టున్నారు. ఇక్కడ ప్రజలకి మనుషులకుండవలసిన ఆశలుగాని, ఆవేశాలుగాని వున్నట్టులేవు. ఎందుకు బ్రతుకున్నారో తెలీక చావలేక బతుకుతున్నట్లున్నారు.

ఏదో వూరెళ్ళిన కొత్తలో ఒకనాడు సుబ్రమణ్యం షికారెళ్ళేడు. పొలం బురదలో, నిలబడ్డానికి ఒక ముసల్ది కూర్చొని పనిచేస్తోంది. చచ్చిపోయిన మర్రి తాలూకు భూమ్మీదకు తేలిన వేళ్ళల్లా వున్నాయి. ఆమె బురద పట్టిన అవయవాలు, మసిబారిన గాజు చిమ్నీలా వున్నాయామె కళ్ళు. తల్లి రొమ్ము వదిలేక ఆమె కడుపెప్పుడూ నిండుండదు. వచ్చే జన్మలో నిండాలన్న కోరిక్కూడా ఆమెకున్నట్టు లేదు. ఆమె కట్టుకున్న పంచో చీరో ఏ రంగుదో తెలీదు. ఆమెకు రవికెలేదు. రవిక అవసరంగూడాలేదు. దగ్గరకొచ్చేవరకూ ఆడో, మగో తెలీదు. దూరాన్నుండి చూస్తే మనిషిలాగే లేదు. మట్టిలో పుట్టిన ఏ పెను పురుగులాగో వుంది. ఆమె ఏం చేస్తోందో సుబ్రమణ్యానికి అర్థంకాలేదు. ఉరికంబమెక్కుతున్న నేరస్తుళ్ళా "నేరం నేరం" అంటూ చావుని కోరుకుంటున్నట్లుంది. తనక్కావలసిన "ఆరడుగుల స్థలం" కోసం వెదుక్కుంటున్నట్టు బురదంతా చేతుల్తో కలుపుతోంది. పలకరిద్దామని దగ్గరకెళ్ళాడు సుబ్రమణ్యం. నాలుగు వెర్రికుక్కలు ఒక్కసారి వెంటబడ్డ పసిపిల్లల్లా చైతన్యరహితంగా వుండిపోయి అతిభయంగా అతనివేపు చూసింది. పలకరించకుండా వెళ్ళిపోయాడు సుబ్రమణ్యం.

"ఇక్కడ మనుషులు మనుషుల్లాలేరు. పశువుల్లా కూడా లేరు. ఈ ఆకలి అజ్ఞానం, రోగాలు పోవాలి, మనుషులు దేవుడు పుట్టించిన మనుషుల్లా ఉండాలి. మనుషులు చేసిన కుక్కల్లా వుండకూడదు. వీళ్ళనిలా చేసే పరిస్థితులు ఏవైనా సరే అవి మారిపోవాలి" అని కొన్నాళ్ళయ్యాక సుబ్రమణ్యం అనడం ప్రారంభించేడు.

ఏమి చూచుకు బతుకుతున్నారీ దరిద్రులు. మనిషి, దేవుడూ వీళ్ళకిచ్చే ఆశ ఏమిటి? ప్రతి ఎలక్షనుకి బందిల్దొడ్డికి పశువుల్ని తోలుకెళ్ళినట్టు వీళ్ళని అన్ని పార్టీల వాళ్ళూ తోలుకెళ్తూనే ఉన్నారు. ఇన్ని ఎలక్షనులయ్యాయి. ఇంతమంది కొత్తనాయకులొచ్చారు. గాంధీలు ప్రాణాలిచ్చేశారు. నెహ్రూలు చచ్చేట్టు పన్చేశారు. సెగలూ, పొగలూ కక్కుతున్న భూమిలోంచి పుట్టుకొచ్చిన కొత్త రాక్షసుల్లా యెన్నో ఫ్యాక్టరీలు లేచాయి. మహా నదుల్ని మడిచి కట్టేశారు. దేశాన్ని ఇనుమకమ్ముల్తో మంధించినట్టు ఎన్నో ఇనుప దార్లు వేసారు. దేశాన్ని కొత్త ముక్కలుగా కోసారు. కొత్తగోళాలు వదిలారు. పాతగోళాల్ని జండాకొయ్యల్తో పొడిచారు.

బొంబాయిలోని ఫ్యాక్టరీ మేనేజర్ బోస్టన్‌లోని తన అమెరికన్ ప్రియురాల్తో మాట్లాడ్డానికి మూణ్నిముసాలు పట్టదు. ఈవేళ లండన్లో కుట్టిన కొత్తసూటు రేపు లక్నోలో తొడుక్కోవచ్చు. ఈవేల పేరిస్‌లో వచ్చిన కొత్త ఫ్రాకు పేరిస్లో లేనని పాట్నాలో బధపడే పెద్దింటి పిల్ల ఈవేళ తొడుక్కోవచ్చు. గొప్పవాళ్ళక్కావలసిన సినిమాలు, సిగిరెట్లూ వెయ్యడానికి ప్రపంచమంతా బాధపడుతూనే వుంది. కాని ఈ బీదవాళ్ళ "ఈ ముష్టి వెధవల" పరిస్థితి మారదేం?

ఇక్కడ కాలేజీలున్నాయి. కానీ వీళ్ళకి అక్షరమ్ముక్క రాదు. ఇక్కడ భూములు బంగారం పండుతాయి. కాని వీళ్ళకి చినిగిన గుడ్డలైనా మనిషికి రెండుండవు. ఇక్కడ మందుల కంపెనీలున్నాయి. వీళ్ళకి జబ్బులూ ఉన్నాయి. కాని వీళ్ళ జబ్బులకి మందులు దొరకవు. ఇలా మాట్లాడే సుబ్రమణ్యాన్ని ఆ యిష్టు ఈ యిష్టు అన్నారు.

** ** **

శ్మశానంలో నక్కలు పసిపిల్లల గోరీలు తవ్వే వేళ గూబలు బంగారు పిచిచకల గొంతులు కొరికేవేళ నిద్రకళ్ళతోనే ఆస్పత్రి చేరుకున్నాడు సుబ్రమణ్యం. రెండు కొట్టి చాలసేపైంది.

"బండీ, కారూ గుద్దుకున్నాయి సార్" అపరాధం చేసినట్టంది నర్స్.

వరండాలోనే నేలమీద వళ్ళల్లా దెబ్బల్తో, వాట్నించి స్రవించే ఎర్ర రక్తంతో గిలగిల కొట్టుకుంటున్న పురుగుల్లా పడున్న ఇద్దరు యువకులు కన్పించేరతనికి. వాళ్ళ వయసులు పాతిక్కపైనా, ముప్పై కిల్లోపూ వుండొచ్చు. బైక్కనిపించే ఎక్స్టెర్నల్ ఇంజరీస్ ఆశల్ని తుంచేస్తూ భయంకరంగా వున్నాయి. బతికుండగానే నక్కలు కొరికేసినట్టూ, రాబందులు పీకేసినట్టూ ఉన్నారు వాళ్ళు.

వాళ్ళన్నాడగానే తను అడుగు వెయ్యబోయినచోట భూమి పగిలిపోయినట్టూ, తను పెంచుకున్న ఆశ తన్ని వెక్కిరిస్తున్నట్టూ ఫీలయ్యాడు సుబ్రమణ్యం. క్షణకాలం ప్రస్తుతాన్ని తన కళ్ళనుండి చెరిపేస్తున్నట్టు కళ్ళకి చెయ్యి అడ్డం పెట్టుకున్నాడు. వాళ్ళన్నాడగానే తెలుసతనికి వాళ్ళిద్దరికీ వెంటనే ఆపరేషన్ చెయ్యాలనీ, ఏ ఒక్కడూ రెండోవాడి ఆపరేషనయ్యేవరకూ బతకడనీ.

ఎవరికి ముందాపరేషన్చెయ్యడం — నిజాన్ని గుర్తించాలంటే ఎవర్ని ఆపరేషన్చెయ్యకుండా చంపెయ్యడం? ఎవరి భార్య నుదుటి కుంకుమ తన చేతితో చెరిపెయ్యడం? ఎవరి తల్లి కడుపులో నిప్పు పెట్టడం? ఎవరి పసిపిల్ల పువ్వులాంటి చేతిలోని ... రాక్షసంగా తన కాలితో తన్నెయ్యడం?

నీకు ఎవరో ఒకర్నే రక్షించడానికి శక్తుంటే ఎవర్ని రక్షిస్తావు? కనిపెంచిన తల్లినా? ప్రేమించి పెంచిన భార్యనా? నీతోబాటు నీ తల్లి కడుపు చీల్చుకొచ్చిన నీ తమ్ముణ్నా? నీకోసం పొట్ట చీల్చుకోమన్నా చీల్చుకొనే నీ స్నేహితుణ్నా? నీ ముసలితనంలో అందొచ్చే నీ కొడుకునా? ముష్టెత్తి కుష్టు తల్లిని పోషించే బీదపిల్లణ్నా? ఎవర్ని నువ్వు రక్షిస్తావు? ఎవర్ని రక్షించాలి?

ఘోర సమస్య పళ్ళ చక్రాల మధ్య తెగిపోతున్న మనసుతో వెనక్కి చూసాడు సుబ్రమణ్యం.

పెళ్ళి పారాణి పూర్తిగా ఆరకుండానే భర్తను పోగొట్టుకున్న పెళ్ళికూతురు తన వణుకుతున్న వేళ్ళతో చెరిపేసుకోగా మిగిలిన బొట్టుముక్కలా కాంతిలేని ఎర్రని చంద్రుడు లేచాడు.

దగ్గరకొస్తే తన పాశాల్తో బంధించి తినేస్తానని బెదరించే గుడ్డి రాక్షసుల్లా వున్న ముసలి మర్రి మింగేసిన చీకట్లో పిశాచలిపితో జోస్యం రాస్తున్నాయి మిణుగురు పురుగులు. నక్కలు సగంతిని వదిలేసిన పెద్ద జంతువుల కళేబరాల్లా వున్నాయి, ఆస్పత్రి ప్రక్కన సగం కమ్మలూడిపోయిన పూరిగుడిసెలు.

వరండాలో రక్తం చీకట్లో పాకిన పాము చీలికనాలుకలా సుబ్రమణ్యం కాలికి తగిలింది.

ఉలిక్కిపడ్డాడు సుబ్రమణ్యం.

"థియేటర్రెడీ చెయ్యండి — అన్నట్టు పోలీసు రిపోర్టు కూడా పంపండి" అన్నాడతను. ఆ శ్మశాన నిశ్శబ్దంలాంటి నిశ్శబ్దంలో తన కంఠం తనకే మోటుగా వినిపించింది.

దెబ్బల్తగిలిన వాళ్ళిద్దరూ జీవితంలోని సాంఘిక తారతమ్యాల చిహ్నాల్లా వున్నారు. పెర్లిన్షట్టల్లోనే చస్తానన్నట్టున్నాడొకడు. రెండోవాడి పంచెక్కడ చిరిగిందో, ఎక్కడ చిరగలేదో తెలీకుండా రక్తంతో తడిసిపోయివుంది. ఒకడి కిస్‌కర్లు రక్తంతో నుదుటికి అంటుకుపోయి విద్యుద్దీపకాంతిలో మెరుస్తోంది. రక్తంతో తడిసిన రెండోవాడి తుప్పుజుత్తు తారులో తడిసిన గడ్డిలా డల్‌గా ఉంది. ఇద్దరూ చావుకి చేతికందే దూరంలోనే వున్నారు. కాని చావులోకూడా ఎంత తేడా వాళ్ళమధ్య? ఒకడు "ది డైయింగ్ ప్రిన్స్"లా ఉన్నాడు. రెండోవాడు "ది డెడ్ బెగ్గర్"లా వున్నాడు. కాని ఇద్దరూ గొణిగే మాటల్లోని భాష ఒకేరకంగా భయంకరంగా ఉంది.

సుబ్రమణ్యం ఇద్దర్నీ పరీక్షించాడు. ఇద్దరికీ చిన్న దెబ్బలు చాలా ఉన్నాయి. గొప్పవాడి కడుప్మీద పెద్ద దెబ్బ తగిలి స్ప్లీన్ గాయపడింది. బండివాడి కుడికాలు మణుకు మీద పెద్ద దెబ్బుంది. రమారమి కాలు పూర్తిగా తెగిపోయినట్టుంది. కాలువెనక్కి నడిచి పరీక్షచేస్తున్నప్పుడు గాయం పూర్తిగా విడి అప్పుడే మేకపిల్ల రక్తంతాగి తృప్తిగా ఆవులించిన పులి నోర్లావుంది.

** ** **

తన గదిలోకిపోయి ఆపరేషన్ డ్రెస్సు వేసుకున్నాడు సుబ్రమణ్యం. డ్రెస్సు కళ్ళూ చేతులు తప్ప వళ్ళంతా కప్పేసింది. ఆ డ్రెస్సు అతను రోజూ

వీణాదేవి

...లో పెళ్లి ...ప్రతీ...

...ు. కాని ఆవేళ తన మట్టుకు తనికి పోలికలు కన్పించలేదతనికి.

"థియేటర్ రెడీ ఐండిసార్. ఎవర్ని తీసుకురమ్మంటారు?" గదిలోకి వచ్చి అడిగింది నర్స్.

"ఆ కారతన్ని తీసుకురండి" అన్నాడు సుబ్రమణ్యం అదివరకే ఒక నిర్ణయానికొచ్చిన వాళ్ళా.

ఆపరేషన్ మొదలైంది.

తెగుతూన్న మనిషి కడుపుమీద ఆపరేషన్కత్తి చేసే పైశాచిక విన్యాసాలు, చనిపోయిన వాడికళ్లలా తేజోవిహీనంగా పగిలిన కిటికీ అద్దంలోంచి కనిపించే రెండు నక్షత్రాలూ, నీడల్లేని ఆపరేషన్ లైట్ల అసహజకాంతి, నిర్భయంగా కాలాన్ని తోడుతున్న గడియారపు సమ్మెట దెబ్బలూ జుట్టు విరబోసుకున్న దరిద్రదేవతలా ఉన్న తుమ్మచెట్టూ, దూది మెత్తదనాన్ని భయంకరంగానూ, అసహజంగానూ పెంచే మానవరక్తం ఎరుపూ, రాక్షసుల కళ్ల కాంతిలో మెరిసే ఆపరేషన్ వంకర కత్తులూ, చెమటా రక్తం కలిసిన అసహజ ద్రవం యూనిఫారమ్మీద వేసే మరకలూ, క్షీణిస్తున్న ఆశలా తగ్గిపోతున్న పేషెంట్ బ్లడ్ ప్రెషరూ, కాంతిని మింగే గోడలరంగూ, చీకట్లో వెతికీ దొరకని చావుతో ఉజ్జీలేని యుద్ధం, మనుషుల మంచితనానికి నిదర్శనంగా మిగులుతున్న "ఈ పేషెంటుని బతికించాల"ని నిశ్శబ్దంగా నలుగురుచేసే పనుల ఐకమత్యం గుర్తున్నాయి సుబ్రమణ్యానికి ఆపరేషను ముగించే లోగా.

ఆఖరు కుట్టు వేసినప్పుడు పేషెంటు బతుకుతాడన్న ఆశ కలిగి ఒక అడుగు వెనక్కి వేశాడు సుబ్రమణ్యం. పునర్జన్మెత్తినట్టున్న పేషెంటుపై తన పవిత్రం తృప్తినిచ్చింది.

ఎవరో థియేటరు తలుపుతీసేరు. కన్నతల్లి ప్రేమల చల్లగాలి అతన్ని కౌగిలించుకుంది. చెవటకి తడిసిన మునలి నర్సు నుదుటిపై కుంకుమబొట్టు అప్పుడే ఉదయించిన చంద్రుళ్లా, పుండవలసిన దానికంటే అందంగా, పెద్దగా, మంచివాని మనసులా నిండుగా కనిపించింది. మొదట సిగ్గుపడి ఎర్రనై, సిగ్గుపడినందుకు ఇంకా సిగ్గుపడి నల్లనైన పెళ్లికూతురి చెక్కిళ్లావుంది. తూర్పాకాశం చల్లగాలికి ప్రియుడి వొళ్ళోంచి లేచి వళ్ళు విరుచుకుంటూ వడలంతా కదిలించిన ప్రియురాల్లా కాంపౌండులోని మొక్కలు జలజల్లాడాయి. సుబ్రమణ్యం చేతిమండి జారిన నీటిబొట్టు వాష్ చేసిన అంచున వరిగెత్తి నిలిచి అప్పరసముక్కుపుడకలోని వింత వజ్రంలా ఎలక్ట్రిక్ లైట్ల కాంతిలో మెరిసింది. చేతులొత్తుకొని సుబ్రమణ్యం తడి తువ్వాలు నర్సుకిస్తున్నప్పుడు సన్నని పైటలోంచి ఫలించని ఆశయంలా ఆమె మంగళసూత్రం అతని కళ్లల్లో మెరిసింది.

పేషెంటుని స్ట్రెచ్చర్మీద తీసుకుపోయారు. "బండతన్ని తీసుకురండి" అన్నాడు సుబ్రమణ్యం. బైటకు వెళ్లిన నర్సు వెంటనే వచ్చేసింది. "అవసరంలేదు" అంది అపరాధిలా.

బండతను ఆపరేషన్లూ, ఔషధాలూ లేనిచోటికి వెళ్ళిపోయాడు. ఎక్కడికో? ఎక్కడికైనాసరే. ఈ నరాల్ని కొరికే ఆకలి, హృదయాన్ని నిప్పుల పిడికిలితో పొడిచే బాధా, ఈ లక్షల మధ్యున్న భయంకరమైన ఒంటరితనం లేని చోటుకి వెళ్ళిపోయాడు.

బేసిన్ మున్నటి అంచునున్న నీటివజ్రం కలక్కి కలక్క కలిగిన ఒక్క కొడుకునీ పోగొట్టుకున్న తల్లి కన్నీటి బొట్టులా నేలరాలి బద్దలైంది.

దించిన తలతో, తన నిర్ణయం న్యాయమైనదేనా అన్న సందేహం నరనరాల్ని నిలువునా చీలుస్తుంటే, తనలో తనకే తగ్గిపోతున్న నమ్మకంతో ఇల్లు చేరి పక్కమీద ఒడిపోయిన సైనికుల్లా వాలిపోయాడు సుబ్రమణ్యం. కాని అతను నిద్రకు దూరమైపోయాడు.

** ** **

ఉదయమే ఆస్పత్రికి బైల్దేరాడు సుబ్రమణ్యం. గతరాత్రి ప్రమాదం ఆస్పత్రికి దగ్గరే జరిగినట్టుంది. బండి ఎద్దుల్లో ఒకటి చచ్చిపోయింది. చావనిది చచ్చినదానికోసం తన పగిలిన ఒంటి కంటితో రక్తం ఏడుస్తోంది. ఆ దృశ్యాన్నుంచి దృష్టి మరల్చి ఆస్పత్రికి చేరాడు సుబ్రమణ్యం.

అతను సాధారణంగా టైముకి వస్తేనే యమభటుల్లా కనిపిస్తాడు తన స్టేపుకి. ఈవేళ అరగంట ముందు రావడంచేత యమభటుణ్ణించి యముడు ప్రమోషనొచ్చినట్టున్నాడు.

త్వరగా పని ముగించి పోస్టుమార్టమ్చేసి ఇంటికిపోయి నిద్రపోయాడు. సాయంత్రం నాలుగ్గంటలకి కళ్ళువిప్పిన సుబ్రమణ్యం ఎదురుగా కుర్చీలోమున్న తన భార్యను చూసి ఆశ్చర్యపోయాడు. ఆమె రావలసింది ఆ మర్నాడు. ఐదు నిమిషాల్లో సంభాషణ ముందురాత్రి చేసిన ఆపరేషన్మీదికి పోయింది.

'బండివాడికి ముందరాపరేషన్చెయ్యలేందే? ఏవయ్యేయి మీ ప్రిన్స్పుల్స్? బీదవాళ్ళంటే దయంటారే? పేదవాళ్ళంటే ప్రేమంటారే? ఏవయ్యేయి ఆ అపేమా దయామ? అంతేలెండి? ఈ మాటలన్నీ సమస్యరావంత సేపే. ఒక ధనికుణ్ణిగాని, ఒక ముష్టివెధవనిగాని రక్షించుకో అని భగవంతుడన్నప్పుడు మీ రెవర్ని కాపాడారు? అంతకంటే సూటిగా అడగాలంటే ఎవరి ప్రాణం తీసారు? బీదవాడిది. ముష్టివెధవది. ఛస్తే ఏడ్చేవాళ్ళేలేని ఒక దరిద్రుడిది?' అని భార్య అంటుందేమోనని భయపడ్డాడు సుబ్రమణ్యం. కాని ఆమె అలా అన్లేదు. "బండివాడికి ముందు చెయ్యలేదేం ఆపరేషనూ?" అని మృదువుగా అడిగింది.

"నేన్చేసింది తప్పో ఒప్పో భగవంతుడికే తెలుసు యశోదా. నువ్వూ డాక్టరువే. నీకు తెలుసు నా హేండికేప్. ఇది చిన్నాస్పత్రి. మరో డాక్టరు సాయంకూడా లేదు. ఎనస్తీసియా నేనే ఇచ్చుకోవాలి. బ్లడ్ప్రెషరూ నేనే చూసుకోవాలి. ఇద్దర్లో ఎవరికి ఆపరేషన్చేసినా చాలా టైముపడుతుంది. అంతవరకూ రెండోవాడు బతకడు. ఎవరికి ఆపరేషన్చెయ్యాలా అని బాగా ఆలోచించడానిక్కూడా టైములేదు.

ఇద్దరిదీ ఒకే వయస్సు. ఇద్దరికీ పెళ్ళిళ్ళయి వుండాలి. ఒకరో, ఇద్దరో పిల్లలు ఇద్దరికీ వుండొచ్చు.

కారతను ఏ గవర్నమెంటాఫీసరో, ఏ కంపెనీ ఉద్యోగో అయ్యుండాలి. అతనుపోతే అతని భార్యాబిడ్డల గతేంకాను? వాళ్ళకి నిలువ నీడకూడా లేకపోవచ్చు. ఇక బండతనున్నా లేకపోయినా అతని పెళ్ళాం పిల్లల గతొక్కటే. వాడున్నా వాళ్ళొక్క రోజు కూడా పని మానుకోలేరు. వాడు లేకపోయినా వాళ్ళు బహుశా ఎక్కువ కష్టపడనక్కరలేకపోవచ్చు. మరో ఆలోచన — పాడాలోచనే అను. కారతనుపోతే అతన భార్య మళ్ళీ పెళ్ళిచేసుకోలేకపోవచ్చు. ఆ అవకాశం లేకపోవచ్చు. బండివాని పెళ్ళానికా అవకాశం ఉండొచ్చు.

నిముషాలమీద నిర్ణయానికి రావలిసొచ్చింది. వచ్చాను. ఇంతకుమించి నేను చెప్పవలసిందేంలేదు".

అతని బాధను అర్థంచేసుకోగల శక్తి, సానుభూతి ఆమెకున్నాయ్.

** ** **

ఆ సాయంత్రం ఆరవుతూంటే పడవలాంటి ఎర్రకారు గుమ్మంలో ఆగడం చూసి ఆశ్చర్యపోయారు యశోదా, సుబ్రమణ్యం. అందులోంచి పాతస్నేహితుడు డాక్టర్ సిరాజుద్దీన్ దిగడం చూసి ఇంకా ఆశ్చర్యపోయారు.

"ఎలా ఉన్నాడు మా చంద్రశేఖరం? మీ చేతుల్లో పడ్డాక ఎలా వున్నాడన అడగక్కర్లేదనుకోండి" అంటూ లోపలకి ప్రవేశించాడు సిరాజ్.

చంద్రశేఖరమెవరో తెలీదు సుబ్రమణ్యానికి. సిరాజ్ చెప్తే అంతా అర్థమైపోయింది. నిన్నరాత్రి ఆపరేషను చేసిన కారతను చంద్రశేఖరం. అతనీ సిరాజ్ పూరే! సిరాజ్కి స్నేహితుడు కూడానట. ఎడ్వకేటూ, జిల్లా జమీన్దారూనట.

పాతస్నేహితులు పాత కబుర్లు చెప్పుకుంటున్నప్పటికీ చంద్రశేఖరం భార్యాబిడ్డలూ రానందుకు లోపల్లోపల బాధపడుతూనే ఉన్నాడు సుబ్రమణ్యం.

"మీ ఫ్రెండుకు తల్లీదండ్రీ ఎవరూ లేరూ?"

"వాళ్ళు వెళ్లిపోయి చానాళ్ళయింది"

"మరి భార్యాపిల్లలూ?"

"ఉన్నాలేనట్టే"

"ఇంకా పెళ్ళికాలేదా?" ప్రశ్నలోని ఆశ్చర్యాన్ని సాధ్యమైనంత వరకూ కనపడ్నివ్వకుండా అడిగాడు సుబ్రమణ్యం.

"అదక్కు భాయ్! అదంతా ఒక పెద్ద ట్రాజెడీ. మూడేళ్ళు ప్రేమించి రెండేళ్ళ క్రింద పెళ్ళి చేసుకున్నాడు శేఖరం. క్లబ్బులూ, పార్టీలూ, పిక్నిక్కులతో అంతా రెండేళ్ళు సమంగానే గడిచిపోయింది. తర్వాత ప్రారంభమయ్యాయి కీచులాటలు. చంద్రశేఖరం బెస్టు ఫ్రెండుతో ఆమెగారు వారంకింద లేచిపోయింది. కొసకి శేఖరం గుడ్డిగా ప్రేమిస్తూనే ఉన్నాడు. ఇదిగో ఈ ఉత్తరం చూడు. నిన్న ఇది నాకు రాసి గైర్హాజరైపోయాడు" అంటూ సిరాజ్ సుబ్రమణ్యానికి ఉత్తరాన్నందించాడు.

"మైడియర్ సిరాజ్!

నీకు ఎంతో పెద్ద ఉత్తరం రాయాలనీ, నా బాధంతా నీతో చెప్పుకోవాలనీ వుంది. కానీ ఇప్పుడు నేనేం వ్రాసినా ప్రయోజనం లేదు.

ఉన్న ఊళ్ళో తలెత్తుకు తిరగలేను. పరాయిచోట కూడా బతకాలన్లేదు. నా దృష్టిలో నేను చచ్చిపోయిన బొద్దింకకంటే కూడా జుగుప్సాకరంగా కన్పిస్తున్నాను. జీవితమంటే మోజుపోయింది. నాకు చచ్చిపోవాలనే వుంది. ఏ నిశ్చయానికి రాలేకపోతున్నాను. ఏ ప్రమాదంలోనైనా మరణిస్తే బావుండుననిపిస్తోంది. ప్రస్తుతం ఎక్కడికి వెళ్ళేదీ, ఏం చేసేది నాకేతెలీదు. జీవించ నిశ్చయించుకుంటే కొద్ది నెలల్లో నిన్ను కలుస్తాను.

సెలవ్

నీ సోదరుడు

చంద్రశేఖరం"

ఉత్తరం చదువుకున్నాక సుబ్రమణ్యం యశోదా ఒకరి కళ్ళల్లోకి ఇంకొకరు చూసుకున్నారు.

"రా భాయ్ మావాణ్ని చూసొద్దాం. వాణొచ్చేట్టు కూడా వుంది" అంటూ సిరాజ్ లేచాడు. ముగ్గురూ బైల్దేరారు.

చంద్రశేఖరం నిద్రపోతూనే ఉన్నాడు. అతని ఉచ్ఛ్వాస నిశ్వాసలు భారంగా ఉన్నాయి. అతని గదిలోకి వెళ్ళగానే "బై యువర్ లీవ్" అని సుబ్రమణ్యంతో అని సిరాజ్ చంద్రశేఖరాన్ని ఎగ్జామిన్ చెయ్యనారంభించాడు. యశోదా సుబ్రమణ్యం ఆత్రుతగా మంచం పక్కనే నిలబడ్డారు. పరీక్ష చేస్తూనే "జనరల్ కండిషన్ చాలా బాగుంది"

అన్నాడు సిరాజ్.

పరీక్ష పూర్తయ్యాక సిరాజ్ ఒక అడుగు వెనక్కివేసి సుబ్రమణ్యం వేపు తిరిగి కృతజ్ఞత కళ్ళల్లోనే చూపిస్తూ "పూర్ ఫెలో! అదృష్టవంతుడు, ఏం ఫర్వాలేకపోవచ్చు" అన్నాడు.

చంద్రశేఖరం గదిలోకి వెళ్ళిన దగ్గర్నుండి సుబ్రమణ్యాన్నేదో నిర్వచించలేని వ్యథ పీడించసాగింది. తాను చెయ్యని తప్పేదో తనని వెక్కిరిస్తున్నట్లు, తనది కాని పాపమేదో తనని పరిహసిస్తున్నట్లు అతను బాధపడసాగాడు. ఎందుకో అకస్మాత్తుగా చీకటి వెలుగూ కాని అసహజ కాంతిలో, నల్లగా కనిపించే తాజా రక్తంతో లారీకింద పడిన వీధికుక్కలా కదల్లేక, ఓదార్చేవారు లేక విలవిల్లాడిపోయిన బండివాడి దృశ్యం అతని మెదడులో మెదిలింది. అతని మనస్సును తన పళ్ళ చక్రాలతో తునకలుగా కోసేస్తున్న బాధను అదృష్టవశాత్తు మిగతా ఇద్దరూ దూరంగానే ఉన్నారు. కాని అతనిలోని మార్పు మాత్రం చూడగలిగారు.

వంచిన తలల్తోనే ఆస్పత్రిలోని సుబ్రమణ్యం గది చేరారు ఆ ముగ్గురూ. సుబ్రమణ్యం లైట్ స్విచ్ వేసి మూసిన కిటికీ దగ్గరికి వెళ్ళాడు. గదిలో కాంతి బైట అంధకారం వల్ల ఇంకా ఎక్కువగా ఇళ్ళు కాలిపోతున్నప్పటి వెలుగులా ఉంది.

బైట పొరలుపొరలుగా దళసరి చీకటి గదిని చుట్టేసి మిగతా ప్రపంచం నుండి విడదీస్తున్నది.

నల్లటి కిటికీ అద్దం మీద పడిన వానచినుకు నల్లటి స్త్రీ చెంపమీద కన్నీరులా మెల్లగా జారింది.

కిటికీ తియ్యగానే చావులాంటి చల్లగాలి సుబ్రమణ్యాన్ని అదర్చింది. కంటికి కనిపించని భయంకర దృశ్యాలెన్నో అతణ్ని బాధపెట్టసాగాయి.

కొన్ని మైళ్ళ అంధకారం తర్వాత పోస్టుమార్టం షెడ్ దగ్గర ఏదో కదలిక, ఆకారంలేని వ్యక్తుల బరువైన చలనం, తిరగేసిన మంచం, నల్లటి నాలుగు జతల భుజాలు, చాపలో చుట్టిన శవం, హృదయాన్ని పూర్తిగా నింపి బైటకు పొంగే దుఃఖాన్ని వెనక్కితోసే ఒక స్త్రీనోట్లోని నల్లంచు చీరెచెంగూ, ఒక తల్లి చెంపను కాల్చేస్తూ కిందకు జారి నేలమీద బుగ్గిని పొగలాలేపిన కన్నీటి బొట్టూ, స్మశానంలో కాలుతున్న శవం తలపేలిన ధ్వని, చింతచెట్టు చివర్ని మాంసంమీద చర్మంలేనట్టున్న తన ఎర్రతలను ముందుకుచాపి ఎగరబోయిన రాబందు లోహపు రెక్కల కదలిక, ఏవేవో అతనికి కనిపించి వినిపించాయి.

పోస్టు మార్టమ్ షెడ్ దగ్గరున్న వాళ్ళు సుబ్రమణ్యం గదివేపే వస్తున్నారు. పదిహేను మందుండొచ్చు. సుబ్రమణ్యం కిటికీ వదిలి తన కుర్చీలో కూర్చున్నాడు. కొన్ని క్షణాల్లో తోటీ వాడొచ్చి "ఆ బండతన్నల్ని తమరు గోరకి దణ్ణంపెట్టి పోతానంటోంది బాబయ్యా" అన్నాడు సుబ్రమణ్యంతో.

మనిషి దేవుడికి చెయ్యవలసిన నమస్కారం ఆవిడ తనకి చెయ్యదల్చింది ఎందుకు? ఎందుకు? ఆమె కొడుకుని ఆపరేషన్చెయ్యకుండా చచ్చిపోనిచ్చినందుకా? తనేం చేశాడామెకు?

"సరే" అని కూడా అన్లేకపోయాడు సుబ్రమణ్యం. వాళ్ళు ముగ్గురూ చీకటిగా ఉన్న వరండాలోకొచ్చారు. భక్తితో కూడిన విశ్శబ్దంతో వరండాలో చాలామంది నిలబడ్డారు. వాళ్ళమధ్య కాట్లో ఒక కాలు పెట్టుకున్న ఒక ముసల్ది వుంది. ఆమె చచ్చిపోయినవాడి తల్లయుండాలి.

"గొప్పోళ్ళ ముద్దెన" తన కడుపు కాలిపోతున్నా ఏడవకూడదని ఆమెకు తెలుసు. సభ్యతకు భంగం రాకుండా తనో తల్లిననీ, తనకు మిగిలిన ఒక్క కొడుకూ చచ్చిపోయాడనీ, సాధ్యపడకపోయినా మర్చిపోడానికామె అణువణువునా ప్రయత్నిస్తోంది.

కదిలిపోయిన ఫోటోలా వుందామె ముఖం. ఏ ఫీచరూ స్పష్టంగా లేదు. ఆమె శరీరమంతా లోతుగా కోసుకుపోయినట్టు ముడతలుపడి, ఎండి పగిలిన చెరువు గర్భంలా వుంది. రెక్కలు కాలిన దీపప్పురుగులా అతి అసహ్యంగానూ, అతి దీనంగానూ ఉందామె. తనకు అనుక్షణం కన్పిస్తున్న భయంకర చిత్రాన్నేదో చూడదల్చుకోలేనట్టు క్షణక్షణం మాత్రం కనురెప్పలు మూసుకుంటోందామె.

యశోదా, సిరాజ్ లే పలుకరింపులూ, సానుభూతి వచనాలూ సాగిస్తున్నారు. వాళ్ళ ప్రశ్నలకి మనిషికో జవాబు చొప్పున చెప్తున్నారు వరండాలో వాళ్ళు. బూతులు మినహాయిస్తే వాళ్ళు చెప్పిన కథ.

బండతన్ని అక్కడికి దగ్గరేవున్న ఒక పల్లెట. బండేవాడి యానదాస్తినట. అతనికంటే ముందుపుట్టిన "పంచపాండవుల్లాటోళ్ళలో నలుగురు సిన్నప్పుడే సెల్లిపోనారు. దరమరాజులాటోడు మిగిలినాడు" అతని తండ్రిపోయి "మొన్న చివ్రేత్తిరికి ఐదోఏడు పొరబడ్డది" అబండతనికి ముత్తేలమ్మ.

"అంటే ఓళమకున్నావ్?"

"ఆడి మావ కూతురు"

"మూర్నెంబల్ పంచినాగుంటాది గుంట"

అచ్చంలా తమ సినిమాల సావిత్రేననుకుంటాంది.

అంటే మనసైందట. ఆ గుంటకి ఈ ముసల్దంటే ఒళ్ళు మంటట. ఈ ముసల్దానికి రెండు కళ్ళూ పువ్వులేసి పోయాయట. అంచేత ఆ ముత్తేలమ్మని పెళ్ళాడితే ఈ గుడ్డిదానికి "ఏటన్నేయం ఐపోద్నో ఏటోనని సేముండామా యమ్మున్నాన్లెళ్ళా వాకగపడక అని తగిలేసి ఈకెల్లేని పచ్చని గూట్లోఎట్టుకుని ఆ సీరామచంద్రుడు" కాలం వెళ్ళపుచ్చుతున్నాట్ట. ఇప్పుడీ ముసి[illegible] తోటలో పాడ్నయ్యే గతి. ఈ ముండకి [illegible] సీ వాళ్ళెవరూ నేరు. సస్తే కాటికి క[illegible] వాళ్ళు కూడా నేరు".

"మరిప్పుడీ ముసల్దేమౌతుంది?" అదుర్దాగ[illegible]డు సిరాజ్.

ఎవరూ మాటాళ్ళేదు. వాళ్ళనింకా అదిమిపట్టుకుంటున్నట్టు చీకటి కదిలింది. ఈలోగా చివర్ని కూర్చున్న కుర్రాడొకడు ముందుకొచ్చేడు. ఆత్మవిశ్వాసంతో మరగలు కక్కుతున్న పందెపు గుర్రంలా, ఎక్కుపెట్టిన బాణంలా వున్నాడు. తనా, పరా తెలియని యవ్వనంలో వున్నాడు. "మావన్నా చచ్చిపోనావా దొరా" అని సిరాజ్ తో అని, "నెగే, ముసల్దానా! నానుండగా నీకొచ్చిన బయమేన్నెదు" అని ముసల్దానితో అని ఆమెను లేవదీశాడు.

దూరంగా ఒక మెరుపు మెరిసింది.

చీకటి చీలింది.

("ఓరోజు ఆస్పత్రిలో ఒకే ఒక అతిమంచి సూదిమందు వుంది. బజార్లో అది స్టాకులో లేదు, అదివ్వకపోతే ఓ గొప్ప పేషెంటు చస్తాడు. అదివ్వకపోతే వో పేద పేషెంటూ చస్తాడు. ఆ యిద్దరిలోనూ ఆ మందు ఎవరికివ్వాలి? ఎవరికిస్తారు? అందువల్ల ఫలితాలేమిటి? కథ రాయ[illegible]చ" అని శ్రీ రాచకొండ విశ్వనాథశాస్త్రిగారు చేసిన సూచన ఆధారంగా...)

TOURIST SERVICES IN NORTH INDIA

మా స్వంత డీలక్స్/సూపర్ డీలక్స్. Video బస్సులు ఉత్తర భారతదేశమందలి ముఖ్యమైన చారిత్రాత్మక ప్రాంతములు మరియు పుణ్యక్షేత్రములకు నిర్ణీత రోజులలో ఢిల్లీనుండి బయలుదేరును.

ఢిల్లీ— 1 రోజు—రూ.25;
ఆగ్రా—మధుర 1 రోజు—రూ.120;
జైపూర్— 1 రోజు—రూ.170;
హరిద్వార్—రిషికేశ్ 1 రోజు—రూ.120;
ముసూరి—డెహ్రాడూన్—హరిద్వార్—రిషికేశ్ 2 రోజులు రూ.250;
బద్రీనాథ్—కేదార్ నాథ్— 7 రోజులు రూ.750;
యమునోత్రి—గంగోత్రి—కేదార్ నాథ్—బదిరీనాథ్ 12 రోజులు రూ.1,400
సిమ్లా—కులు—మనాలి—రోతాంగ్ పాస్—మణికరన్—కుఫ్రీ—చండీగఢ్—పింజోర్ గార్డెన్స్ 7 రోజులు—రూ.900

Available 27, 35, 50 Seater Super Delux Video Coaches on Contract at Concessional rates for groups. Our recipts are approved for LFC/LTC (Government employees) in Collaboration with ITDC.

(Accomodation & Meals)

అధునాతన సౌకర్యములతో తెలుగువారిచే ప్రప్రథమముగా నడుపబడుచున్న భోజన ఫలహారశాల మరియు విశ్రాంతి గృహమైన హోటల్ సదరన్ (మా అనుబంధ సంస్థ)లో మీరు ఢిల్లీలో ఉన్నప్పుడు బసచేయవచ్చును.

65 Rooms With Bath and Toilets attached, Halls for groups, Colour TV and Lift With Moderate Tariff

వివరములకు

HOTEL SOUTHERN & SOUTHERN TRAVELS (Regd.)

(Winner of Transworld Gold Medal)
(ఢిల్లీలో తెలుగువారి ఏకైక వాణిజ్య సంస్థ)

Arya Samaj Road, Karol Bagh, New Delhi – 110 005.
Phones: 5722210 (6 Lines): 5739508.
Madras Office Phone: 31553, Hyderabad Office Phone : 227233.